మంగళవారం
17 -02- 2026
విజయనగరం : ప్రచురణ
సంపుటి : 02 సంచిక : 332
పేజిలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by :
Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com
స్థాపితం : 2008
RNI No. APTEL/2008/24928
Postal Registration No. : VZM/22/2020-2022
Period of Renewal. : 01-01-2023 to 31-12-2025

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

న్యూస్ పేపర్స్ యాజమాన్యానికి శుభవార్త

అతి తక్కువ ధరలకే బ్లాక్ అండ్ వైట్, మల్టీకలర్ దినపత్రికలు, వార పత్రికలు, పక్ష పత్రికలు మరియు మాస పత్రికలు ప్రింటింగ్ చేయబడును
ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు
ఇట్లు
ప్రజాస్వామ్యం తెలుగు దినపత్రిక ప్రింటింగ్ యూనిట్
Cell : 93470 64455

## విశాఖ కొత్త రైల్వే జోన్‌కు వడివడిగా అడుగులు



- విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా జోన్ కార్యకలాపాలు
- తుదిదశకు దక్షిణమధ్య రైల్వే పునర్విభజన ప్రక్రియ
- మూడు డివిజన్లకు పరిమితం కానున్న దక్షిణ మధ్య రైల్వే

అమరావతి : సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు ఫలితాలనిస్తున్నాయి. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా జోన్ కార్యకలాపాలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఏప్రిల్ 1 నుంచి నూతన రైల్వే జోన్ పట్టాలెక్కే సంకేతాలు కన్పిస్తున్నాయి. దీంతో దక్షిణ మధ్య రైల్వే 3 డివిజన్లకే పరిమితం కానుంది.

దక్షిణమధ్య రైల్వే పునర్విభజన ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. కొత్త రైల్వే జోన్ కు అపాయింటెడ్ డేను కేంద్ర ప్రభుత్వం తొందరలోనే ప్రకటించనున్నట్టు తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి నూతన మిగతా..2లో

## తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా..



- మే నెల శ్రీవారి దర్శన టికెట్ల కోటా విడుదల షెడ్యూల్
- ఫిబ్రవరి 18న ఆర్జిత సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ ప్రారంభం
- ఫిబ్రవరి 24న ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల విడుదల
- తిరుమల, తిరుపతి గదుల కోటాను కూడా విడుదల చేయనున్న టీటీడీ
- వివిధ తేదీల్లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండనున్న టికెట్లు

అమరావతి : తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక ప్రకటన చేసింది. 2026 మే నెలకు సంబంధించిన వివిధ దర్శనాలు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసేందుకు తేదీల వారీగా షెడ్యూల్‌ను ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించింది. మిగతా..2లో

## బిల్ గేట్స్‌కు గన్నవరంలో మంత్రి లోకేశ్ ఘన స్వాగతం




- ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న బిల్ గేట్స్
- బిల్ గేట్స్ కు స్వాగతం పలికిన మంత్రులు నారా లోకేశ్, అనిత, అచ్చెన్నాయుడు సత్యకుమార్ యాదవ్
- సచివాలయం వద్ద స్వాగతం పలకనున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి : గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు.

# ముగిసిన బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటన

### సీఎంతో కలిసి సచివాలయంలో ఆర్టీజీఎస్‌ను సందర్శించిన బిల్ గేట్స్



- అయిదున్నర గంటలపాటు వివిధ కార్యక్రమాలు
- ఆర్టీజీఎస్ ద్వారా పౌర సేవలను వేగంగా అందిస్తున్న తీరును వివరించిన సీఎం
- డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్‌ను తెలుసుకున్న బిల్ గేట్స్

అమరావతి : బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటన ముగిసింది. విజయవాడ నుంచి ముంబై మీదుగా ఢిల్లీకి వెళ్లనున్నారు. దాదాపు ఐదున్నర గంటల పాటు వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పటమట చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో కొద్దిసేపు బ్యాడ్మింటన్ ఆడారు. బిల్ గేట్స్ అమరావతి పర్యటన సందర్భంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047, ప్రభుత్వ పాలసీలు, లక్ష్యాలు, కార్యక్రమాలపై బిల్ గేట్స్‌కు సీఎం ప్రజెంటేషన్ ఇచ్చారు.

**చంద్రబాబును చూడగానే ఆత్మీయంగా పలకరించిన బిల్ గేట్స్ -ఆర్టీజీఎస్ సేవలకు కితాబు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశ-దిశ ఏర్పడుతుందని చంద్రబాబు ఆకాంక్షించారు. బిల్ గేట్స్‌తో తన అనుబంధాన్ని సమావేశంలో ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 1997లో మొదటిసారి బిల్ గేట్స్‌ను కలిసిన సంగతి, హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు జరిగిన విధానాన్ని గేట్స్ సమక్షంలో గుర్తు చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మిగతా..2లో

### ఏపీకి విచ్చేసిన గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక

# చైర్మన్ బిల్ గేట్స్

- అమరావతిలోని సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎంలతో భేటీ
- గేట్స్ కు మంత్రులను పరిచయం చేసిన చంద్రబాబు



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో మైక్రోసాఫ్ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ సమావేశమయ్యారు. ఈ ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న బిల్ గేట్స్... అక్కడి నుంచి నేరుగా అమరావతిలోని సచివాలయానికి చేరుకున్నారు. సెక్రటేరియట్ వద్ద ఆయనకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలికారు. అనంతరం బిల్ గేట్స్ కు మంత్రులను చంద్రబాబు పరిచయం చేశారు. ఆ తర్వాత వీరితో బిల్ గేట్స్ బృందం సమావేశమయింది. ఈ సమావేశానికి సంబంధించిన ఫొటోలు ఇవిగో.

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు 9మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు




- మహిళలకు ఆలయ ప్రవేశం అంశంపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం
- తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు

ఢిల్లి : కేరళలోని శబరిమల ఆలయంతో సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళల ప్రవేశంపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును విచారించేందుకు తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

### దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు

# రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్

### దేశమంతా సీసీ కెమెరాల అనుసంధానం

- మాదక ద్రవ్యాల రవాణాకు చెక్
- ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు
- సరిహద్దుల్లో అధునాతన టెక్నాలజీ
- ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి కీలక వ్యాఖ్యలు



ఢిల్లి : డ్రగ్స్ రవాణాను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా పటిష్ఠమైన 'సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్'ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, దశాబ్దాలుగా దేశాన్ని భయపెడుతున్న నక్సలిజం సమస్యకు ఈ ఏడాది మార్చి 31 నాటికి శాశ్వతంగా చరమగీతం పాడబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు భారతదేశ అంతర్గత భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశ యువతను పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని సమూలంగా అంతం చేసేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్ కార్యాచరణను వివరించారు. "రాబోయే కొద్ది నెల్లోనే కొత్త 'జాతీయ భద్రతా నిర్మాణాన్ని' ఏర్పాటు చేస్తాం. దీని ప్రధాన లక్ష్యం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడమే. ఇందుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ ఒక భారీ సీసీటీవీ నెట్‌వర్క్‌ను సృష్టిస్తాం. వీటిని పర్యవేక్షించడానికి మిగతా..2లో

### ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో

# ప్రారంభించిన ప్రధాని మోదీ



- ఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు హాజరైన ప్రధాని మోదీ
- భారత్ మండపం, సుష్మాస్వరాజ్ భవన్, అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహణ
- ఢిల్లీ: ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు హాజరైన 20 దేశాల అధినేతలు

ఢిల్లి : ఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోలో పాల్గొన్న స్టార్టప్‌లతో మోదీ సంభాషించారు. వివిధ స్టాళ్లను సందర్శించిన ప్రధాని, ఎక్స్‌పోలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఏఐ పర్యావరణ వ్యవస్థలో అంతర్జాతీయ సహకారాన్ని ప్రదర్శించే 600 కి పైగా అధిక సంభావ్య స్టార్టప్‌లు, 13 దేశ పెవిలియన్‌లు ఎక్స్‌పోలో పాల్గన్నాయి. ప్రపంచ సాంకేతిక సంస్థలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అంతర్జాతీయ భాగస్వాములను ఈ ఎక్స్‌పో ఒకచోట చేర్చింది.

## ఏడింట 5 కార్పొరేషన్‌లు కాంగ్రెస్ కైవసం.. 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా




- రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండలను దక్కించుకున్న కాంగ్రెస్
- కరీంనగర్‌లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ విజయం
- జనగాం, తొర్రూర్, క్యాతనపల్లి, జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

హైదరాబాద్: తెలంగాణలో ఐదు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. బీజేపీ, సీపీఐ పార్టీలు చెరో కార్పొరేషన్‌ను దక్కించుకున్నాయి. రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండ కార్పొరేషన్లను కాంగ్రెస్, కరీంనగర్

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త



- వరి బోనస్ బకాయిలను విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులు విడుదల
- ఇప్పటి వరకు రూ.1,939.58 కోట్ల బోనస్ నిధులు చెల్లింపు

హైదరాబాద్: రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. వరి బోనస్ బకాయి నిధులను విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. దీంతో 2.17 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. వరి రైతులకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ బోనస్ ద్వారా 2025-26లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రెండు లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం కలగనుంది. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడం, సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం వరి క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్న విషయం తెలిసిందే. కనీస మద్దతు ధరకు ఈ రూ.500 అదనం. బకాయిల చెల్లింపుతో రైతులకు ఆర్థిక ఉపశమనం లభిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

### నల్గొండను దేశం గర్వించేలా

# తీర్చిదిద్దడమే నా లక్ష్యం



- నల్గొండ మేయర్, డిప్యూటీ మేయర్లకు కోమటిరెడ్డి అభినందనలు
- తన మనసు గర్వంతో నిండిపోయిందని వ్యాఖ్య
- ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తామన్న మంత్రి

హైదరాబాద్ : నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లను ఈరోజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తన జీవిత కల అని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. నూతన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. నల్గొండ మిగతా..2లో

ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY
మంగళవారం- 17 - ఫిబ్రవరి - 2026

మొదటి పేజి తరువాయి

## నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

తన జన్మభూమి అని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలోని ప్రతి గల్లీ తన గుండెచప్పుడు అని చెప్పారు. ఈరోజు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రమాణస్వీకారం చేస్తుంటే... తన మనసు ఎంతో గర్వంతో నిండిపోయిందని అన్నారు. నల్గొండను దేశం గర్వించేలా క్లీన్ అండ్ గ్రీన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. "రాజకీయాలకు తావు లేకుండా, మేము ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తాం. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి ఆధునిక వసతులు చేరేలా చూడడమే నా బాధ్యత" అని మంత్రి ప్రకటించారు. "నాటి ఫ్లోరోసిస్ వ్యతిరేక పోరాటం నుంచి నేటి స్మార్ట్ సిటీ నిర్మాణం వరకు... మీ కోమటిరెడ్డి ఎప్పుడూ మీ తోడుగానే ఉంటాడు. మనందరం కలిసి నవ నల్గొండను నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు.

## తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా..

### తేదీల వారీగా కోటా విడుదల వివరాలు:

ఫిబ్రవరి 18: సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డిప్ ప్రక్రియ ఫిబ్రవరి 18న ఉదయం 10 గంటలకు మొదలవుతుంది. భక్తులు ఫిబ్రవరి 20 ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. డిప్‌లో టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 21: కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్ల కోటాను అందుబాటులోకి తేనున్నారు. ఫిబ్రవరి 23: ఈ రోజున మూడు వేర్వేరు కోటాలను విడుదల చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్లు, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఫిబ్రవరి 24: భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల బుకింగ్ కోటాను అందుబాటులో ఉంచుతారు. ఫిబ్రవరి 27: ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది.

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు
## 9మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు

ఈ విచారణను ధర్మాసనం ఏప్రిల్ 7న ప్రారంభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం చెప్పింది. ఇది ఏప్రిల్ 22 నాటికి ముగిసే అవకాశం ఉందని పేర్కొంది. మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శబరిమలతో పాటు మసీదులు, దర్గాలోకి మహిళల ప్రవేశంపై కూడా విచారించనుంది. అలాగే ఇతరులను పెళ్లి చేసుకున్న పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవండ వంటి అంశాలపై పరిగణనలోకి తీసుకుంది. అయితే నిర్ణయించిన షెడ్యూల్ కు కట్టుబడి ఉండాలని అన్ని పక్షాలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటు చేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని తెలిపారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు వెల్లడించారు.

## ఏడింట 5 కార్పొరేషన్‌లు కాంగ్రెస్ కైవసం..
## 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

సీపీఐ దక్కించుకున్నాయి. రామగుండం, మంచిర్యాల, మహబూబ్ నగర్, నల్గొండలలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చింది. నిజామాబాద్ కార్పొరేషన్ బీజేపీకి అవకాశాలు ఉన్నప్పటికీ, మజ్లిస్ పార్టీ మద్దతుతో దీనిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్‌గా 49వ వార్డు కార్పొరేటర్ ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా మజ్లిస్ పార్టీ 54వ వార్డు కార్పొరేటర్ సల్మా తహసీన్ ఎన్నికయ్యారు.

### 11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా

కోరం లేకపోవడం వల్ల 11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. జనగాం, తొర్రూరు, ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్ నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్ మున్సిపాలిటీలలో ఎన్నిక వాయిదా పడినట్లు అధికారులు ప్రకటించారు.

## బిల్ గేట్స్‌కు గన్నవరంలో మంత్రి లోకేశ్ ఘన స్వాగతం

ఆయనకు మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, కె.అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌తో పాటు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిల్ గేట్స్‌తో పాటు అధికారులు, మంత్రుల బృందం సచివాలయానికి బయల్దేరారు. ఈ పర్యటనలో బిల్ గేట్స్‌తో పాటు ఫౌండేషన్‌కు చెందిన ఆరుగురు ప్రతినిధుల బృందం కూడా సచివాలయానికి రానుంది. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో వారు సమావేశమవుతారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ (ఆర్టీజీఎస్)ను బిల్ గేట్స్ సందర్శించనున్నారు. ఆర్టీజీఎస్ ద్వారా అమలవుతున్న విధానాలు, అందుతోన్న ఫలితాలను సీఎం చంద్రబాబు గేట్స్‌కు వివరించనున్నారు. అనంతరం సీఎం, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు బిల్ గేట్స్ బృందంతో సమావేశమై.. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అమలు చేస్తున్న ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై కీలక చర్చలు జరపనున్నారు.

## సేరూ అప్పు కట్టేస్తా! - రెండేళ్ల క్రితం
## కుదవపెట్టుకున్న నగలు ఇచ్చేయవా!

### పుత్తడి ధర భారీగా పెరగడంతో కొత్త సమస్య ప్రారంభం
### ఏళ్ల కిందట తాకట్టు బంగారాన్ని విడిపించుకోవాలని వినియోగదారుల పాట్లు
### తాకట్టు వివాదాలతో పోలీసుల వద్దకు చేరుకున్న వివాదాలు

ఢిల్లీ : రష్యా-యుక్రెయిన్ యుద్ధం పుణ్యమా, మారిన అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో బంగారానికి డిమాండ్ భారీగా పెరిగింది. డాలర్లకు బదులు ప్రపంచ దేశాలు పుత్తడి కొనుగోళ్లు ప్రారంభించాయి. ఫలితంగా ఏడాది గోల్డ్ రేట్ డబుల్ అయింది. దీంతో సామాన్య ప్రజలు పసిడి తీసుకోవాలంటే హడలిపోతున్నారు. ఉన్న బంగారాన్ని జాగ్రత్తగా పరుచుకుంటున్నారు. గతంలో వివిధ కారణాల వల్ల తాకట్టుపెట్టి వదిలేసుకున్న బంగారం గురించి ఆరా తీయడం మొదలు పెట్టారు. అప్పట్లో కొందరు బంగారం తాకట్టు పెట్టి ఆర్థిక ఇబ్బందుల వల్ల డబ్బులు చెల్లించకపోవడంతో మధ్యలోనే వదిలేశారు. తీసుకున్న అప్పు కంటే ఇప్పుడు బంగారం విలువ భారీగా పెరిగి పోవడంతో మళ్లీ ఇప్పుడు ఆ డబ్బులు ఇస్తామని తమ నగలను తిరిగి ఇచ్చేయమని కొందరు తాకట్టు వ్యాపారుల వద్దకు వెళ్తున్నారు. అయితే ఇక్కడే సమస్య మొదలవుతోంది. ఏళ్ల క్రితం ఇచ్చిన నగలకు వడ్డీ, అసలు కట్టేస్తామని దుకాణాలు, ఆఫీసుల వద్దకు వెళ్లితే వాళ్లు తాకట్టు వ్యాపారులు షాకిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఆ నగలను వెనక్కి తీసుకోలేరన్న నమ్మకంతో వ్యాపారులు అప్పుడే దాన్ని విక్రయించడం, కరిగించేసి బిస్కెట్లు చేయించుకున్నారు. నగరంలో ఇటీవల ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పరిష్కారం కాకపోవడంతో ఠాణాలకు : హైదరాబాద్ లోని చార్మినర్ , సికింద్రాబాద్ , ఖైరతాబాద్ పరిధిలో బంగారం దుకాణాలు, ఆభరణాల తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ వ్యాపారులు ఇలా నగలు తాకట్టు పెట్టుకొని డబ్బులు ఇస్తుంటారు. ఏళ్లుగా ఈ దందా నడుస్తోంది. ఇప్పుడు తమ పాత నగలు ఇవ్వాలని వస్తున్న కష్టమర్లతో వారు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పుడు నగలు లేవని, డబ్బులు ఇవ్వాల్సిన పని లేదని చెబుతున్నారు. అయితే లోన్ కంటే బంగారు ధర ఎక్కువ కావడంతో రుణం తీసుకున్న వారు గొడవకు దిగుతున్నారు. అటు తిరిగి, ఇటు తిరిగి ఈ వివాదాలు కాస్త పోలీస్ స్టేషన్లకు చేరుతున్నాయి. ఇటీవల ఇలాంటి వివాదాలు గల్లీకొకటి జరుగుతున్నాయి. రెండు సంవత్సరాల క్రితం ఓ గృహిణి 20 గ్రాముల బంగారం తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నారు. కానీ దానికి అసలు, వడ్డీ చెల్లించలేక వదిలేశారు. కానీ ఈ మధ్య ఆమె తన ఆభరణాలు ఇవ్వాలంటూ వ్యాపారి వద్దకు వెళ్లారు. ఇక్కడ విషయం ఏమింటంటే ఆ బంగారాన్ని వారు ఎప్పుడో కరిగించి అమ్మినట్లు తెలియడంతో డబ్బు ఎంతైనా తిరిగి ఇస్తానంటూ హల్ చల్ చేసింది. ఈ క్రమంలో న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### అప్పటి బంగారం ఇప్పుడు లేదుగా :

సివిల్ వివాదాలు కావడంతో ఏం చేయాలో తెలియక పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. ఈ విషయంపై ఇరువర్గాలకు నచ్చజెప్పలేక, వారి సమస్యను పరిష్కరించ లేక మధ్యలో సతమతమవుతూనే ప్రయత్నాలు చేస్తున్నామని అధికారి పేర్కొన్నారు. కొందరు ఆర్థిక ఇబ్బందులు, నగల విలువ కంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సిన సమయంలో వాటిని వదిలేస్తారు. దీన్ని కారణాలు ఏవైనా కావచ్చు ఫోన్ చేసినప్పుడు స్పందించక పోవడం, ఇచ్చిన గడువు అయిపోవడంతో వ్యాపారులు తాకట్టు పసిడిని విక్రయించడం, వాటిని కరిగించి బిస్కెట్ లుగా మార్చడం వంటివి చేస్తుంటారు.

నగరంలో పెరుగుతున్న చైన్ స్నాచింగ్‌లు : మరోవైపు బంగారం ధరలు పెరగడంతో, చోరీలు కూడా ఎక్కువయ్యాయి. ఇటీవల చైన్ స్నాచింగ్ లు మళ్లీ ఎక్కువయ్యాయి. బంగారం ధరించే వారు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. 4 రోజుల క్రితం అబిడ్స్ లో ఓ యువతి డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళుతుండగా యువకుడు బైక్ పై వచ్చి ఆమె మెడలోని 30గ్రాముల బంగారు చైన్ కొట్టేశాడు. పట్టపగలే సిటీ నడిబొడ్డున జరిగిన ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. మొత్తానికి సాయంత్రం వరకు నిందితుడిని అరెస్ట్ చేసి చైన్ రికవరీ చేశారు. ఇలా స్నాచింగ్ లు పెరుగుతున్నందున మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వారు కూడా పెట్రోలింగ్ పెంచి ఇలాంటి గ్యాంగ్ ల పని పడుతున్నారు.

# విశాఖ కొత్త రైల్వే జోన్‌కు వడివడిగా అడుగులు

మొదటి పేజి తరువాయి

రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభింపజేయాలని రైల్వేశాఖ భావిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వర్గాలకు సంకేతాలు అందినట్లు తెలుస్తోంది. ఇది అమల్లోకి వస్తే 6 డివిజన్లతో సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే జోన్ సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లకే పరిమితం కానుంది. మిగతా విజయవాడ, గుంటూరు, గుంతకల్లుతో పాటు తూర్పు కోస్తా జోన్‌లోని కొంతభాగంతో కలిపి కొత్తగా ఏర్పడే విశాఖపట్నం డివిజన్‌తో కలిపి దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటుకానుంది. ఇంత తక్కువ సమయం సరిపోతుందా : కొత్త జోన్‌కు ఏప్రిల్ 1 అపాయింటెడ్ డే. దీనికి ఇంకా 6 వారాలే సమయం ఉంది. కొత్త జోన్ ప్రారంభానికి ఇంత తక్కువ సమయం సాంకేతికంగా సరిపోతుందా అన్న కోణంలోనూ రైల్వే బోర్డులో చర్చ జరిగినట్లు తెలిసింది. సాధ్యాసాధ్యాలపై కొద్దిరోజుల్లోనే స్పష్టత వస్తుందని నెలాఖరుకల్లా కొత్త జోన్ అపాయింటెడ్ డేపై నోటిఫికేషన్ రావచ్చంటూ దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం అధికారులు అంటున్నారు. డివిజన్ల వారీగా విభజన, సరిహద్దుల్లో మార్పులు చేర్పులు, ఆదాయ వ్యయాలు, రైళ్ల నిర్వహణ సహా పలు అంశాలతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక రైల్వేబోర్డుకు 9 నెలల క్రితమే చేరింది. ఏపీ విభజన చట్టంలో విశాఖ కేంద్రంగా కొత్తగా రైల్వే జోన్ ఏర్పాటు చేయనున్నట్లు అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. నూతన జోన్‌కు కేంద్ర మంత్రి వర్గం 2025 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపింది. కొన్ని నెలల నుంచే కొత్త జోన్ జీఎం, విభాగాధిపతులను బోర్డు దశల వారీగా నియమిస్తోంది. డివిజన్లలో మార్పులు, చేర్పులు : నూతన జోన్ ఏర్పాటుతో ఇప్పటి వరకు ఉన్న డివిజన్లలో కొన్ని మార్పులు, చేర్పులు జరగనున్నాయి. గుంతకల్లు డివిజన్‌లో ఉన్న రాయచూరు-వాడి 108 కిలోమీటర్ల సెక్షన్ సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌కు పరిమితం కానుంది. విష్ణుపురం-పగిడిపల్లి, విష్ణుపురం-జాన్‌పహాడ్ 142 కిలోమీటర్ల



మార్గాలు ప్రస్తుతం గుంటూరు డివిజన్‌లో ఉండగా అవి సికింద్రాబాద్‌కు బదిలీ కానున్నాయి. 46 కిలోమీటర్ల మోటుమర్రి-కొండపల్లి మార్గం సికింద్రాబాద్ నుంచి విజయవాడ డివిజన్ పరిధిలోకి వెళ్లనుంది. ఇదిలా ఉండగా మరోవైపు సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి 54 ఎకరాలు కేటాయించారు. పరిపాలన భవనానికి ఖర్చు రూ.192 కోట్లుగా అంచనా. ఈ నిర్మాణంలో దాదాపు 12 అంతస్తులు ఉండనున్నాయి. దీని విస్తీర్ణం లక్ష చదరపు అడుగులుగా ఉంది.

# ముగిసిన బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటన

మొదటి పేజి తరువాయి

కోసం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ఏపీలోని వివిధ ప్రాజెక్టులకు గేట్స్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర సాధనకు కృషి: వైద్యరంగంలో తెచ్చిన మార్పులు-సాధించిన ఫలితాలపైనా ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బిల్ గేట్స్ అమరావతి పర్యటన చారిత్రాత్మకమన్న సీఎం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ పర్యటన దోహదం చేస్తుందని అన్నారు. నాడు మైక్రోసాఫ్ట్ రాకతో ఐటీ రంగంలో హైదరాబాద్ మేటిగా నిలబడిందని తెలిపారు. ఏపీలో అన్ని వనరులు ఉన్నాయి, ఇప్పుడు సంపద సృష్టి జరగాల్సి ఉందని అన్నారు. బిల్ గేట్స్ సహకారంతో వివిధ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తామని వెల్లడించారు. 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నామన్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ఏపీ ప్రభుత్వ విధానమన్న సీఎం ఇందుకు సాంకేతికతని విస్తృతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. అమరావతి డిజైన్ అండ్ ఫౌండ్రీ, క్వాంటం వ్యాలీగా ఆవిష్కృతం అవుతుందన్నారు. డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లును తీర్చిదిద్దుతున్నామన్నారు.

### యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్

ఎలక్ట్రానిక్స్-ఏరో సిటీగా లేపాక్షి, ఎలక్ట్రానిక్స్-స్పేస్ సిటీగా తిరుపతిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 10 రంగాలు, 30 ప్రభుత్వ విభాగాల్లో ఏఐని వినియోగిస్తున్నామన్నారు. విద్యారంగంలో అధునిక విధానాలను పాటిస్తున్నాం, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా బోధనలో మార్పులు చేస్తున్నామన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం కోసం సాంకేతిక సాయం తీసుకుంటున్నామన్నారు. మెరుగైన ప్రజారోగ్య సేవలు అందించేందుకు అత్యున్నత స్థాయి నిపుణులతో సలహా మండలి ఏర్పాటు చేశామని వివరించారు. యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ విధానం ప్రజలకు ముందస్తుగానే మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వ పాలనలో సాంకేతిక వినియోగాన్ని టెక్ దిగ్గజం బిల్ గేట్స్ ప్రశంసించారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని మెచ్చుకున్నారు. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని కొనియాడారు. అమరావతి రాజధాని నిర్మాణంలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక గ్రేట్ వర్క్ అని కితాబిచ్చారు.

బిల్ గేట్స్ కితాబు: అమరావతిలోని రియల్‌టైం గవర్నెన్స్ కేంద్రం -ఆర్టీజీఎస్ ను గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ పరిశీలించారు. సచివాలయానికి వచ్చిన గేట్స్‌కు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ సాదర స్వాగతం పలికారు. హలో ఫ్రెండ్! హౌ ఆర్ యూ ? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు. తాను బాగున్నానని, మీరెలా ఉన్నారంటూ బిల్ గేట్స్ ను చంద్రబాబు ఆ తర్వాత మంత్రివర్గ సహచరులు, సీఎంఓ అధికారులను పరిచయం చేశారు. అక్కడి నుంచి ఆర్టీజీఎస్ కేంద్రానికి వెళ్లారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించామని బిల్‌గేట్స్‌కు సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు సులభతరం చేయడం బాగుందని గేట్స్ కితాబిచ్చారు. అవేర్ 2.౦ ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్నిసేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు చంద్రబాబు తెలిపారు.

'గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుంది, గ్రేట్ వర్క్ ': ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తూ కీలక సూచీల ద్వారా జీఎస్ డీపీ వృద్ధిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ ప్రశ్నించగా బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. పన్ను వసూళ్ల ప్రక్రియ అద్భుతంగా ఉందన్న గేట్స్ ప్రశంసించగా జీఎస్టీ విధానంతో దేశంలో పన్నుల వసూళ్లు కూడా గణనీయంగా పెరిగిందని సీఎం చెప్పారు. ఇదే సమయంలో ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలనూ బిల్ గేట్స్ అడగ్గా చంద్రబాబు వివరించారు. రాజధానిలో 30శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందని, గ్రేట్ వర్క్ అని బిల్ గేట్స్ మెచ్చుకున్నారు. ఆరోగ్య రంగంలో ఏఐ సేవల వివరణ: ఇక గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి బిల్ గేట్స్ ఆరా తీశారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి పరీక్షల వివరాలు ఎలా నమోదు చేస్తున్నారని అడిగారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డుల ఆధారంగా లైఫ్ స్టైల్ , ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని సీఎం చెప్పారు. "దట్స్ నైస్" అంటూ సంజీవని ప్రాజెక్టు అమలును బిల్ గేట్స్ ప్రశంసించారు. డయాగ్నోస్టిక్


## దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు
# రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్

మొదటి పేజి తరువాయి

'ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్' ఏర్పాటు చేస్తాం. ఈ నిఘా వ్యవస్థకు చట్టపరమైన రక్షణ కూడా కల్పిస్తాం. దీనివల్ల డ్రగ్స్ నేరాలను రియల్ టైమ్‌లో పసిగట్టడం సులభమవుతుంది" అని షా అన్నారు.

సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత

కేవలం అంతర్గత భద్రతే కాదు, సరిహద్దుల రక్షణపైనా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని షా తెలిపారు. "దేశంలోని ప్రతి భూ సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను ఆధునీకరిస్తాం. నిఘా వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఫెన్సింగ్ (కంచె), ఇతర మౌలిక సదుపాయాలను బలపరుస్తాం. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు భద్రతా దళాల మధ్య సమన్వయం పెంచుతాం. అక్రమ ప్రవేశాలకు ఇక ఆస్కారం ఉండదు" అని తెలిపారు. అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టుల ఏరివేతపై స్పష్టమైన డెడ్‌లైన్ విధించారు. "నక్సలిజం ఒకప్పుడు దేశంలోని 11 రాష్ట్రాలకు విస్తరించి పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ సమస్య దాదాపుగా కొలిక్కి వచ్చింది. ప్రభావిత ప్రాంతాలను మావోయిస్టుల చెర నుంచి విడిపించడానికి మనం చాలా దగ్గరగా ఉన్నాం. మార్చి 31, 2026 నాటికి దేశం నుంచి మావోయిస్టు హింసను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం. ఇది మన భద్రతా దళాలకు దక్కే అతిపెద్ద విజయం." అని అన్నారు.



భద్రతకు స్వర్ణయుగం

గత 12 ఏళ్ల కాలాన్ని (2014 నుంచి 2026 వరకు) భారత అంతర్గత భద్రత చరిత్రలో 'స్వర్ణయుగం'గా అమిత్ షా అభివర్ణించారు. "2014కు ముందు దేశాన్ని కశ్మీర్ సమస్య, ఈశాన్య రాష్ట్రాల్లో అలజడి, మావోయిస్టు హింస అనే మూడు ప్రధాన సమస్యలు వేధించేవి. ఈ మూడు సమస్యలు 3-4 దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడించాయి. కానీ ఆర్టికల్ 370 రద్దు తర్వాత పరిస్థితులు మారాయి. కశ్మీర్, ఈశాన్య భారతం, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో హింస 80 శాతం తగ్గింది. ఈ మూడు ప్రాంతాలు పూర్తిగా హింస రహితంగా మారే రోజు ఎంతో దూరంలో లేదు" అని వివరించారు.

### ఈశాన్యంలో శాంతి పవనాలు

ఈశాన్య రాష్ట్రాల్లో వచ్చిన మార్పులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రస్తావించారు. "అక్కడ 10,000 మందికి పైగా యువకులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 20కి పైగా శాంతి ఒప్పందాల ద్వారా ఆ ప్రాంతంలో ప్రశాంతత నెలకొల్పగలిగాం" అని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో తెచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల గురించి కూడా షా మాట్లాడారు. "రాబోయే కాలంలో ఈ చట్టాలను సంపూర్ణంగా, సమర్థవంతంగా అమలు చేయడంపైనే హోం శాఖ దృష్టి సారిస్తుంది. పోలీసులకు, దర్యాప్తు సంస్థలకు దీనిపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తున్నాం. వారికి కావాల్సిన పరికరాలను సమకూరుస్తున్నాం" అని చెప్పారు.

### ఢిల్లీ పోలీసులకు ప్రశంసలు

దేశ రాజధాని రక్షణలో ఢిల్లీ పోలీసులు చూపుతున్న తెగువను మంత్రి అమిత్ షా కొనియాడారు. "పార్లమెంట్ దాడి కేసు అయినా, ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు అయినా, ఢిల్లీ పోలీసులు సమర్థవంతంగా పనిచేశారు. క్లిష్టమైన కేసులను ఛేదించడంలో వారి నైపుణ్యం అద్భుతం. దేశ రక్షణలో వారు చేస్తున్న కృషి వెలకట్టలేనిది. 2029 నాటికి దేశం ఎదుర్కొంటున్న అన్ని భద్రతా సవాళ్లను

# పురపోరులో సత్తా చాటిన బీఆర్ఎస్

సాధారణంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎప్పుడూ అధికార పక్షానికి మంచి మెజారిటీ లభిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌గా విడిపోయిన తర్వాత కూడా సాధారణంగా మున్సిపాలిటీ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలు మూడు నాలుగు ఏండ్ల గడువు ఉన్న సమయంలోనే జరిగాయి. ఇప్పుడు కూడా తెలంగాణలో కాంగ్రెస్‌కు ఇంకా 33 నెలల పదవీ కాలం ఉన్న సమయంలోనే మున్సిపల్ ఎన్నికలు జరిగాయి.తెలంగాణ వార్తలు అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా గడువు ఉండడం వల్ల సహజంగా అధికార పక్షానికి ఫలితాలు అనుకూలంగా ఉండాలి. అయితే గతంలో అధికారంలో ఉన్న పార్టీలకు లభించిన విజయం కన్నా ఈ సారి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన మెజారిటీ తగ్గింది. మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ సాధారణ ఎన్నికల్లో ఓడిపోయిన సందర్భాలే ఎక్కువ. 2020లో తెలంగాణలోని 120 మున్సిపాలిటీలు, 9 మున్సిపల్ కార్పొరేషన్‌లకు ఎన్నికలు జరిగితే అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 110 మున్సిపాలిటీల్లో, ఏడు మున్సిపల్ కార్పొరేషన్‌లలో విజయం సాధించింది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాలుగు మున్సిపాలిటీల్లో మాత్రమే గెలుపొందింది. ఒక్క కార్పొరేషన్ కూడా దక్కించుకోలేదు. అంటే మొత్తం సీట్లల్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ కేవలం మూడు శాతం సీట్లు మాత్రమే గెలిచింది. మూడేండ్లు గడిచిన తర్వాత 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మున్సిపాలిటీల్లో మూడు శాతం సీట్లు సాధించడం అనేది, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడానికి అడ్డంకి కాలేదు. అదే విధంగా వార్డుల విషయంలోనూ ఇలానే ఉన్నది. అప్పుడు బీఆర్ఎస్ 1686 వార్డుల్లో విజయం సాధిస్తే కాంగ్రెస్ 569 వార్డుల్లో మాత్రమే విజయం సాధించింది. 2020లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ సాధించిన ఫలితాలతో పోలిస్తే ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ చాలా ఎక్కువ సీట్లు సాధించింది. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ 1347 వార్డుల్లో విజయం సాధిస్తే ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ 723 వార్డుల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 52 శాతం వార్డుల్లో గెలిస్తే బీఆర్ఎస్ 30 శాతం వార్డులను కైవసం చేసుకున్నది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సగం సీట్లు సాధించినా మున్సిపాలిటీ ఎన్నికల్లో మాత్రం 261 వార్డులు, దాదాపు 10 శాతం సీట్లు మాత్రమే సాధించి, మూడో స్థానానికి పరిమితమైంది. మున్సిపాలిటీ ఎన్నికలు జరిగిన మూడేండ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భిన్నంగా రావడం



అనేక సార్లు జరిగింది. ఎక్కువసార్లు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలకు పూర్తి భిన్నంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. 2004లో శాసనసభ ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2005లో మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మున్సిపాలిటీల సంఖ్య 96, వీటిలో టీడీపీ 20 మున్సిపాలిటీల్లో మాత్రమే గెలిచే అవకాశం ఉన్నది అని ఎన్నికలకు ముందు టీవీ 9 సర్వే ప్రకటించింది. కాంగ్రెస్‌తో కుమ్మక్కు అయి ఈ సర్వే ప్రకటించారని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఆరోపణలు చేశారు. తమ పార్టీ కార్యక్రమాలకు టీవీ 9ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. టీవీ 9 బాధ్యులు ఎన్టీఆర్ భవన్‌కు వెళ్లి, చంద్రబాబుకు వివరణ ఇచ్చుకున్నారు. వాస్తవానికి అధికార పక్షానికి ఉండే అనుకూలత, శాసనసభ్యులకు ఉండే ఓటింగ్, వంటి కారణాలతో టీడీపీకి ఆ 20 కూడా రావని గట్టి నమ్మకం ఉండే ది. ఇక ఫలితాలు వచ్చాక చూస్తే చివరకు ఆ 20 కూడా రాలేదు. టీడీపీ కేవలం ఎనిమిది మున్సిపాలిటీల్లో మా త్రమే గెలిచింది. 82 మున్సిపాలిటీలతోపాటు తొమ్మిది మున్సిపల్ కార్పొరేషన్‌లను కాంగ్రెస్ గెలుచుకున్నది. వైఎస్ఆర్ నాయకత్వంలో మున్సిపాలిటీల్లో 90 శాతం విజయం సాధించిన కాంగ్రెస్‌కు.. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 294 అసెంబ్లీ సీట్లకుగాను 156 అసెంబ్లీ సీట్లు, 36.56 శాతం ఓట్లు మాత్రమే లభించాయి. టీడీపీకి 92 సీట్లు లభించాయి. ఉమ్మడి రాష్ట్రంలో 92 సీట్లతో బలమైన ప్రతిపక్షం ఉండడం అదే మొదటి సారి. అంతకుముందు ఎప్పుడూ ప్రతిపక్షానికి అన్ని సీట్లు లేవు. 1981-82లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్, ఆ ఎన్నికల తర్వాత పుట్టిన టీడీపీ చేతిలో అసెంబ్లీ ఎన్నికల్లో మట్టికరిచింది. ఉమ్మడి రాష్ట్రంలో 1987లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ మెజారిటీ సీట్లలో గెలిచింది. 1989లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయి కాంగ్రెస్ గెలిచింది. చెన్నారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ 183 సీట్లతో అధికారంలోకి వచ్చింది. 2021లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో జగన్ నాయకత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్లిన్ స్వీప్ చేసింది. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి అదొక రికార్డ్. 95 శాతం సీట్లు ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే వచ్చాయి. 1500 వార్డుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే టీడీపీ వంద వార్డులకు పరిమితమైంది. 75 మున్సిపాలిటీలు, 12 మున్సిపల్ కార్పొరేషన్‌లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ విజయం సాధించింది. రెండేండ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేవలం 11 అసెంబ్లీ సీట్లు సాధించి ప్రతిపక్ష హోదా కూడా పొందలేక పోయింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు గడిచిపోయింది. రెండేండ్లలోనే ఐదేండ్లకు సరిపోయేంత వ్యతిరేకత మూటకట్టుకున్నది. మున్సిపాలిటీ ఎన్నికల్లో 95 శాతం సీట్లు సాధించిన వారు కూడా ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన ఎన్నికల చరిత్ర ఉన్నది. ఇప్పుడు తెలంగాణలో 1347 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే, బీఆర్ఎస్ 716 వార్డుల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ అధికారానికి ఇంకా 33 నెలల సమయం ఉన్నది. బీఆర్ఎస్ పుంజుకోవడానికి ఈ సమయం సరిపోతుంది. తెలంగాణలోఉత్కంఠ రేకెత్తించిన పురపోరులో ఇక ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ సాధించిన ఫలితాలు చాలా మెరుగైనవే. గతంలో అధికార పార్టీలు పురపోరులో దక్కిం చుకున్న స్థానాలతో పోల్చితే కాంగ్రెస్ కైవసం చేసుకున్నవి చాలా తక్కువేనని స్పష్ట మవుతున్నది. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ 1347 వార్డుల్లో విజయం సాధిస్తే ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ 723 వార్డుల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 52 శాతం వార్డుల్లో విజయం సాధిస్తే బీఆర్ఎస్ 30 శాతం వార్డులను కైవసం చేసుకుంది. బీజేపీ పార్లమెంట్ ఎన్నికల్లో సగం సీట్లు సాధించినా మున్సిపాలిటీల్లో మాత్రం 261 వార్డులతో దాదాపు 10 శాతం సీట్లు మాత్రమే సాధించింది.

# 20న సాంస్కృతిక వైభవం

ప్రజాస్వామ్యం, విజయనగరం ఈనెల 20వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ,తెలుగు భాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా సీతం కళాశాలలో సాంస్కృతిక వైభవం అనే పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు .తోట పాలెం సత్య కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాటా ్లడుతూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రముఖ నృత్య కళాకారిణి, వివిధ దేశాలలో నృత్య ప్రదర్శనలు ఇచ్చిన అన్నా నేహా థామస్ కు నటరాజ పురస్కారం ప్రదానం చేయనున్నా మని అన్నారు.ఈ కార్యక్రమంలో వరలక్ష్మీ త్యాగరాజు సంగీత కళాశాల విద్యార్థులు,గీతాంజలి విద్యా సంస్థల విద్యార్థులు నాట్యం చేస్తారని, సంగీత ఉపాధ్యాయిని శైలజ నేతృత్వంలో మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బ్యాక్వర్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన విద్యార్థినిలు దేశభక్తి గీతాలు ,మాతృభాష గొప్పతనం పై ప్రత్యేక గీతాలు ఆలపిస్తారని అన్నారు.లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేత ప్రముఖ చిత్రకారుడు పి రాజేశ్వరరావు చే చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటు చేశామని, నంది అవార్డు పురస్కార గ్రహీత తిరుపతి నాయుడు ,ప్రముఖ కవి, రచయిత కాగుపాటి నారాయణమూర్తి, ఎం వి ఎస్ సుధాకర్ పట్నాయక్ లచే పద్య పారిజాతం అనే ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని అన్నారు .మీడియా సమావేశంలో ముందుగా సత్య విద్యా సంస్థల సంచాలకులు డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు తో కలసి గురు ప్రసాద్ఉత్సవ ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా డాక్టర్




శశిభూషణ్ రావు మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ అందరి బాధ్యత అని, ఇటువంటి కార్యక్రమాలు ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో సీతం కళాశాలలో నిర్వహించడం ముదావమని పేర్కొన్నారు ఈ సమావేశంలో సత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి దేవమణి ,వైస్ ప్రిన్సిపాల్ కెప్టెన్ సత్యవేణి ,డిమ్స్ రాజు పాల్గొన్నారు

# మ్యూటేషన్లపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసిన జేసీ

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మన్యం జిల్లా..ఫిబ్రవరి 16 : భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు, రైతుల ఇబ్బందులను తొలగించేందుకు మ్యూటేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు దొర్లకుండా ఉండేందుకు జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. మ్యూటేషన్లో, రికార్డులలో దొర్లిన తప్పులను సవరణ ఎలా చేయాలో సిబ్బందికి కూలంకుశంగా వివరించారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విఆర్ఓలు, ఆర్ఎస్డిటీ లతో జేసీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూటేషన్లలో సవరణలు రికార్డుల పరంగా పరంగా పక్కాగా ఉండాలని అన్నారు. రెవెన్యూ రికార్డులలో



పేరు మార్పులు, విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, సర్వే నంబర్ల నమోదుపై ప్రజల నుండి వస్తున్న విన్నపాలను దృష్టిలో ఉంచుకుని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. మ్యూటేషన్ల జారీలో




ఉండే సందేహాలను నివృత్తి చేసుకోవాలని, తప్పులను సరిదిద్దుకోవాలని సూచించారు. అయినప్పటికీ రికార్డుల్లో తప్పులు దొర్లితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, విఆర్ఓలు, ఆర్ఎస్డిటీలు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశం**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మన్యం జిల్లా..ఫిబ్రవరి 16 : రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన వినతులను తక్షణమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తహశీల్దార్లను ఆదేశించారు. సోమవారం ఆయన ఛాంబరులో రెవెన్యూ క్లినిక్ అంశాలు, వివిధ రెవెన్యూ పనుల పురోగతిపై తహసీల్దార్లతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కారంపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. భూమి రికార్డులలో దొర్లిన తప్పుల సవరణ మరియు మ్యూటేషన్ దరఖాస్తులను గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న భూ సర్వే ప్రక్రియ, హద్దుల నిర్ణయం మరియు సబ్-డివిజన్ పనులపై తహశీల్దార్ల నుంచి వివరాలు సేకరించారు. ఎక్కడైనా జాప్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిర్దేశించిన గడువులోగా రెవెన్యూ పనుల్లో పురోగతి చూపని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని తహశీల్దార్లు పాల్గొన్నారు.




# కలెక్టరేట్ పీజీఆర్ఎస్ కు 73 వినతులు

ప్రజాస్వామ్యం /పార్వతీపురం, మన్యం జిల్లా..ఫిబ్రవరి 16 : కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 73 వినతులు అందాయి. ఇందులో రెవిన్యూ శాఖకు చెందినవి 25 ఉండగా, 48 వినతులు ఇతర సమస్యలకు పరిష్కారం కోరుతూ వచ్చాయి. సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, డీఆర్డిఏ పీడీ ఎం సుధారాణి ఇందులో భాగస్వాములై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. సాధారణ సమస్యలుకురుపాం కేటీఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల నుంచి మీసాల జ్యోతి అర్జీని అందిస్తూ, తనకు రావలసిన తల్లికి వందనం డబ్బులు వేరే ఖాతాలో జమ అయ్యాయని, కావున కాలేజీ వారిని సంప్రదించి ఆ డబ్బును తిరిగి తన ఖాతాకు జమ చేయాలని కోరారు.పార్వతీపురం మండలం పెదబొండపల్లి ఎస్సీ కాలనీకి చెందిన నత్తల అశ్విత్ అర్జీనందిస్తూ తన తండ్రి మరణించారని, కుటుంబ పోషణ కష్టమై మందులు కొనలేని పరిస్థితుల్లో ఉన్నందున, తనకు సికిల్ సెల్ ఎనిమియా పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.పార్వతీపురం మండలం తాళ్లబురుడి నుంచి సురాపాటి సోములు అర్జీని అందిస్తూ తన బిడ్డలకు బాలికా సంరక్షణ పథకం కింద బాండ్లను జారీచేశారని, అది మెచ్యూర్ అయి నాలుగేళ్లు అయినప్పటికీ, ఇంతవరకు నగదు రాలేదని ఫిర్యాదు చేశారు.రెవిన్యూ సమస్యలుఎస్సీ కులానికి చెందిన తన భర్తకు 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం డి-పట్టా కింద మంజూరుచేసిన 2.50 సెంట్ల స్థలం ఆక్రమణకు గురైందని, దానిని తిరిగి ఇప్పించాలని సీతానగరం మండలం లక్ష్మీపురం నుంచి మండంగి సుశీల కోరారు.పార్వతీపురం నుంచి గరుగుబిల్లి వినయ్ బాబు అర్జీ అందిస్తూ తన తాతకు చెందిన ఎకరా భూమి పంపకాలు చేసుకోవలసి ఉన్నందున, తాత పత్తిక జోగయ్య మరణ ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయాలని కోరారు గరుగుబిల్లి మండలం చిలకాం నుంచి




దాసరి సత్తమ్మ వినతి పత్రం అందిస్తూ తన తండ్రి మరణానంతరం దాఖలాపడిన భూములను జిరాయితీ భూములుగా తమకు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

**మెజిస్ట్రేట్ - ఏ.విజయ రాజ్ కుమార్**

ప్రజాస్వామ్యం / గజపతినగరం : వచ్చే నెల 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ కోరారు. సోమవారం ఆయన తన చాంబర్లో న్యాయవాదులు, సర్కిల్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని అన్నారు. రాజీయే రాజమార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఉప్పలపాటి రమేష్ రాజు, దేవుడు, ఎల్.రాంబాబు, జెర్రీపోతుల జగదీష్, సబ్ ఇన్స్పెక్టర్లు కే .కిరణ్ కుమార్ నాయుడు, యు.



మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# బిల్ గేట్స్ తో ముఖ్యమంత్రి భేటీ


**విసిలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ---**

**ఎస్. సేధు మాధవన్**

ప్రజాస్వామ్యం / విజయనగరం: అమరావతి పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సోమవారం రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులు మరియు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్, అతని బృందంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సాంకేతికత, ఆరోగ్యం మరియు వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ఈ చర్చ సాగింది. ఈ సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా




నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్, జిల్లా అధికారులు తిలకించారు.




## రైల్వే ఉద్యోగి "అప్పలనాయుడు" కు ఉత్తమ ఉద్యోగి అవార్డు



ప్రజాస్వామ్యం - నెల్లిమర్ల/గజపతినగరం:

నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి మహంతి అప్పలనాయుడుకు అరుదైన గుర్తింపు లభించింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్లో ఇంజనీరింగ్ విభాగంలో సుమారు 20 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా ఈ ఏడాదికి అప్పలనాయుడుకు సేఫ్టీ విభాగం నుంచి ఉత్తమ ఉద్యోగి అవార్డు వరించింది. అప్పలనాయుడు ప్రస్తుతం జిల్లాలోని గజపతినగరం ఇంజనీరింగ్ సెక్షన్ పరిధిలో బొండపల్లి గేట్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విశాఖపట్నం డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అప్పలనాయుడు ను డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బొహ్రా, జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేశారు. 2013లో రైల్వేలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన అప్పలనాయుడు గత 13 ఏళ్లుగా విధుల్లో అంకితభావం ప్రదర్శించి అప్పలనాయుడు ఎన్నోసార్లు అధికారుల నుంచి ప్రశంసలు పొందారు. అప్పలనాయుడుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించడం పట్ల ఉన్నతాధికారులతోపాటు, గజపతినగరం ఇంజనీరింగ్ సెక్షన్ ఇంచార్జ్ సుశీల్ కుమార్, తల్లి శంకరమ్మ, గ్రామ పెద్దలు అభినందించారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

**- గజపతినగరం ఉమా రామలింగేశ్వర దైవ క్షేత్రంలో భక్తులకు శైవ దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసిన,**

**ఎస్.ఐ - కె.కిరణ్ కుమార్ నాయుడు**






ప్రజాస్వామ్యం / గజపతినగరం:

మండలంలోని వివిధ గ్రామాల్లో గల శైవ క్షేత్రాలలో ఆదివారం తెల్లవారుజాము నుంచే పరమశివుడు దర్శనం కోసం భక్తులు బారులు తీశారు. ముఖ్యంగా మండలంలోని గజపతినగరం, మరుపల్లి శివాలయాలలో పరమశివుడి దర్శనం కోసం భక్తులు బారులు పోటెత్తారు. శంభో శంకర , ఓం నమః శివాయ స్మరణలతో శైవ క్షేత్రాలు మార్మోగాయి .మండలంలోని గజపతినగరం గ్రూపు దేవాలయాలలో గల ఉమా రామలింగేశ్వర శైవ క్షేత్రం , మరుపల్లి గ్రామంలో గల ఉమా రామలింగేశ్వర సంచాయతన సహిత ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయంనకు ఆదివారం భక్తులు పోటెత్తారు. మరుపల్లి ఆలయానికి మధుపాడ , తమ్మరాయుడుపేట, పెదకాద, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు గజపతినగరం ఆలయానికి ,గజపతినగరం పురిటిపెంట పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు దర్శనం చేసుకుని, భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేయించారు. దర్శనానికి వచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఆలయ నిర్వాహకులు పగడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా దర్శనం కోసం వచ్చిన భక్తులకు శైవ దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఏర్పాట్లలో గజపతినగరం ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు , తన సిబ్బందితో పాటు తాను స్వయంగా పాల్గొన్నారు .

## పాచిపెంట వ్యవసాయ అధికారి

## కె. తిరుపతిరావు గుండెపోటుతో ఈరోజు మరణించారు.



ప్రజాస్వామ్యం/పాచిపెంట/ మన్యం జిల్లా.. ఫిబ్రవరి 16: ప్రకృతి సేద్యాన్ని రైతులు అందించడంలో ఆయన సేవలు మరువలేనివి. ప్రతి రైతు చేదోడు, వాదోడిగా ఉంటూ ఆయన చేసే సేవలు వెలకట్టలేనిది అని రైతులు ఆయన్ను కొనియాడారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన పాచిపెంటలో చేసే సేవలను మరువలేనని ఇటువంటి నిస్వార్థ సేవలు అందించే అధికారం చూడలేదని పలువురు కొనియాడారు. ఏ రోజు కూడా తన గురించి కన్నా రైతు బాగుంటే దేశం బాగుంటదని ఆలోచనతో ఎనలేని సేవలు అందించిన ఆయన్ను భగవంతుడు ఈ విధంగా తనలో ఐక్యం చేసుకుంటాడని అనుకోలేదని పలువురు నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇంతమంది అభిమానాన్ని పొందిన ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము.

## ఫిబ్రవరి17న డీవార్మింగ్ డే



ప్రజాస్వామ్యం/ పార్వతీపురం, మన్యం జిల్లా..ఫిబ్రవరి16: జిల్లా వ్యాప్తంగా నులి పురుగులు నిర్మూలనా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు తెలిపారు. ఒక సం. నుండి 19 సం. వరకు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను ఎన్.డి.డి కార్యక్రమంలో వేయడం జరుగుతుందనీ 2,03,406 మంది పిల్లల లక్ష్యంగా జిల్లాలో మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి అన్ని అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాల, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఎన్.డి.డి జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. నులి పురుగుల సంక్రకణతో పిల్లలో పోషకాహార లోపం, రక్తహీనత ఏర్పడి నీరసంగా ఉంటారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు. ఈ సమస్యలు తలెత్తకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు మాట్లాడుతూ 1సం. నుండి 2సం పిల్లలకు ఆల్బెండజోల్ అర మాత్ర, 2 నుండి 3సం. వరకు ఒక మాత్ర పొడి చేసి నీటితో కలిపి వేయించాలన్నారు.స్కూల్ , కాలేజ్ పిల్లలు మాత్ర బాగా నమిలి మ్రింగాలన్నారు. ఏవైనా కారణాలచే ఆరోజు మాత్రలు వేయబడని పిల్లలకు ఈ నెల 24 న మాప్-అప్ లో వేయించాలన్నారు.

## కాశీ విశ్వేశ్వరుని దర్శించుకున్న

## విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను

ప్రజాస్వామ్యం భీమునిపట్నం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా క్రమ ము తప్పకుండా గత కొన్ని సంవత్సరాలు నుండి కాశీ విశ్వేశ్వరుని దర్శించుకుంటున్న ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆదివారం కాశీ విశ్వేశ్వరుని దర్శించుకున్నారు అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భన కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాజీ శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేటి ప్రసాద్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ శ్రీ యండల మల్లికార్జున స్వామి వారి ఆలయంలో జరుపబడుతున్న మహా అన్న సమారాధనలో మనసిరమ్మ





(ప్రజాస్వామ్యం) విజయనగరం, విజయనగరంలోని బాబా మెట్టలో గల డబల్ కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ ఎండల మల్లికార్జున స్వామి ఆలయంలో జరుప బడుతున్న మహా అన్నసమారాధనకు ఆలయ పూజారి పుష్కర శర్మ ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త సమన్వయకర్త గౌ!! శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ శ్రీ శ్రీ శ్రీ యండల మల్లికార్జున స్వామి వారిని దర్శించి అక్కడ జరుగుతున్న మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడిలోవ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం: భీమిలి ఎమ్మెల్యే గంటా



ప్రజాస్వామ్యం ఆనందపురం, సింహాచలం, అనంత పద్మనాభ స్వామి, గుడిలోవ ఆలయాలు సర్క్యూట్ గా టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేసే ఆలోచన ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం గుడిలోవలోని ప్రాచీన శివాలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆయన దర్శించుకున్నారు. రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. గుడిలోవ రంగనాథస్వామి, శివాలయం పరిసరాలను అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. 2014- 19 లో తాను మంత్రిగా ఉన్నప్పుడు ఆలయానికి ఘాట్ రోడ్డు నిర్మించామని పేర్కొన్నారు. అంతకుముందు గుడిలోవలో ఏర్పాటు చేసిన వీధి దీపాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఈపీడీఎల్ ఈఈ సింహాచలం నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, బి.ఆర్.బి. నాయుడు, లొడగల వెంకట్రావు, గంట్రెడ్డి సోమినాయుడు, చందవరపు కుమార్, కె. శ్రీకాంత్ రాజు, మహంతి శివాజీ, బమ్మిడి ఉమ, అప్పల రాము, బంటు చిన్న, తమ్మిన అప్పలరాజు, బలిరెడ్డి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

## అలరించిన సినీ గీతాల విభావరి



ప్రజాస్వామ్యం భీముని పట్నం: మనో మెలోడీస్ ఆధ్వర్యంలో భీమిలిలో ఆదివారం నిర్వహించిన సినీ గీతాల సంగీత విభావరి అలరించింది. తగరపువలస, చిట్టివలస, భీమిలి , మధురవాడ, ఆనందపురం, సాగర్ నగర్ తదితర ప్రాంతాలకు చెందిన గాయకులు పలు హిట్ చిత్రాల్లో మెలోడియస్, ఫాస్ట్ బీట్, లవ్ సాంగ్స్ పాడి ఆహుతులను ఉర్రూతలూగించారు. సంస్థ అధ్యక్షురాలు మనో పల్లా ఉత్తమ గాయకులకు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలను అందించారు. భీమిలి పరిసర ప్రాంతాల గాయకులను ప్రోత్సహించేందుకు ఈ ఈవెంట్ ను నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగర్ చంద్రకళ, హైమా, వెంకట్, రాధ, చిరంజీవి, నాగేశ్వరరావు, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 30.74 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన గంటా



ప్రజాస్వామ్యం భీమునిపట్నం ఫిబ్రవరి 16:బి కష్టాల్లో ఉన్నవారికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి ఎంవీపీ కాలనీ నివాసంలో సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం కంటే వేగంగా సీఎం సహాయ నిధి ఆర్థిక సాయం అందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటామన్నారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలు, 1 నుంచి 8 వార్డులు, 98 వ వార్డుకు చెందిన 29 మందికి రూ. 30.74 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, తాత్రాజు అప్పారావు, కసిరెడ్డి దామోదరరావు, కోరాడ రమణ, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, గరే గుర్నాథ్, లొడగల జానకిరామ్, పిల్లా వెంకట్రావు, కె. అచ్యుతరావు, గొలగాని నరేంద్ర, గాడు యశ్వంత్, చెట్టిపల్లి సన్యాసిరావు, తమ్మిన సూరిబాబు, దండి వెంకటేష్, జీరు సత్యం, పాసి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు

## సీతం లో "ఎలక్ట్రానిక్స్‌లో కృత్రిమ మేధస్సు పాత్ర " పై ఎ.పి.ఎస్.ఎస్.డి.సి h b ఆధ్వర్యంలో వారం రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం






విజయనగరం (ప్రజాస్వామ్యం) స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం కళాశాలలో " ఎలక్ట్రానిక్స్‌లో కృత్రిమ మేధస్సు పాత్ర "పై ఎ.పి.ఎస్.ఎస్.డి.సి వారిచే వారం రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం యొక్క మొదటి రోజు ఫిబ్రవరి 16, 2026న విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ ఎం.శివ నాగరాజు, వి.ఎల్.స్.ఐ ప్రాథమిక అంశాలు ప్రాముఖ్యత, క్రమబ ద్ధమైన విషయాభివృద్ధి మొదలగు అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించారు. అలాగే శ్రీ ఎ.జయగోపినాధ్, శ్రీ ఎస్.ప్రవీణ్ ఎలక్ట్రానిక్స్‌లో ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ పాత్ర మరియు దాని ప్రాముఖ్యత గురించి వివరంగా వివరించారు కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ఢిల్లీ ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ శిఖరాగ్ర సమావేశం ప్రాము ఖ్యత గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి చిప్ డిజైన్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ టి.డి .వి.ఎ నాయుడు వి.ఎల్.స్.ఐ ఉపకరణాలు, ధాతువు, సారాంశం మరియు మెంటర్ గ్రాఫిక్స్ గురించి విద్యార్థులకు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ విద్యార్థులలో వ్యవస్థాపక దృక్పథాన్ని పెంపొందించింది మరియు వారిని ప్రేరేపించింది.

## విశాఖలో 2 రోజుల పాటు టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ పండుగ

### పోస్టర్ ను విడుదల చేసిన గంటా, వంశీ






ప్రజాస్వామ్యం విశాఖపట్నం ఫిబ్రవరి 16:బి మధురవాడ ఏసీఏ – వీడీసీఏ స్టేడియంలో ఫిబ్రవరి 28,నుండి. మార్చి 1 వ తేదీ వరకు టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. హోటల్ మేఘాలయలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సౌత్ ఎమ్మెల్యే సీహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ తో కలిసి క్రికెట్ పోటీల వివరాలను ఆయన వెల్లడించారు. టాలీవుడ్ నటులు, టీవీ నటులతో రెండేసి టీంలు.. పోలీసులు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నాయకులతో ఒక్కో టీం చొప్పున మొత్తం 7 టీంల నుంచి 110 సెలబ్రిటీలు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ మ్యాచ్ ల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద పిల్లల చదువు, సీఎం సహాయ నిధి, దాతృత్వ కార్యక్రమాలకు వినియోగిస్తారని పేర్కొన్నారు. విశాఖను అంతర్జాతీయ స్పోర్ట్స్ హబ్ గా ప్రభుత్వం తీర్చిదిద్దుతోంద న్నారు. కొమ్మాదిలో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, దివ్యాంగుల ప్రత్యేక స్టేడియం అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బీసీసీఐ సహకారంతో మధురవాడ క్రికెట్ స్టేడియంలో వసతులు ఎంతగానో మెరుగుపరిచారని.. వన్డే, టీ20, ఐపీఎల్ మ్యాచ్ ల కేటాయింపులో విశాఖకు ప్రాధాన్య మిస్తున్నార న్నారు. రెండు రోజుల పాటు అలరించనున్న సెలబ్రిటీ లీగ్ ను వీక్షించే అవకాశాన్ని విశాఖ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. భోగాపురం ఎయిర్ పోర్టు కార్యకలాపాలు మొదలైన తర్వాత విశాఖ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, 7 మాస్టర్ ప్లాన్ కనెక్టింగ్ రోడ్లు ఈ ఏడాది జూన్ లోపు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. సెలబ్రిటీ లీగ్ నిర్వాహకుడు రాంబాబు మాట్లాడుతూ క్రికెట్ పోటీల నిర్వహణలో వెన్నంటి ఉండి నడిపిస్తున్న ఎమ్మెల్యే గంటా సూచనతో ఉచిత ప్రవేశం కల్పించాలని నిర్ణయించామని తెలియజేశారు. ఐపీఎల్ తరహాలో సెలబ్రిటీ మ్యాచ్ లను డిజైన్ చేశామన్నారు. టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోస్టర్ ను ఈ సందర్భంగా విడుదల చేశారు. వ్యాపారవేత్తలు కంకటాల మల్లిక్, పైడా కృష్ణప్రసాద్, కాశీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పద్మనాభస్వామి కళ్యాణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




ప్రజాస్వామ్యం విశాఖపట్నం, ఫిబ్రవరి 16:బి అనంత పద్మనాభ స్వామి వారి వార్షిక తిరు కళ్యాణోత్సవాల పోస్టర్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈనెల 27 వ తేదీ రాత్రి 8 గంటలకు కళ్యాణోత్సవం, మార్చి 1 వ తేదీ సాయంత్రం 6 గంటలకు తెప్పోత్సవం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీఎల్ఎన్ రాజు తెలిపారు. మార్చి 2 వ తేదీ రాత్రి 9 గంటలకు రథోత్సవం ఉంటుందని, మార్చి4 వ తేదీ రాత్రి 8 గంటలకు జరిగే పుష్పయాగంతో ఉత్సవాలు పూర్తవుతాయని వివరించారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పద్మనాభం టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ, పార్టీ నేతలు కసిరెడ్డి దామోదర రావు, కాళ్ల నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లకు పలు అంశాలపై అవగాహన

### సీ. ఐ - జి.ఏ.వి. రమణ

### ఎస్సై - కే .కిరణ్ కుమార్ నాయుడు






ప్రజాస్వామ్యం / గజపతినగరం:

నియోజకవర్గం కేంద్రమైన గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం నాడు గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి రమణ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని గజపతినగరం ఎస్సై కే .కిరణ్ కుమార్ నాయుడు విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సి.ఐ జి.ఏ.వి రమణ మాట్లాడుతూ గంజాయి , మ త్తు పదార్థాలు వాడకం వలన ఆటో డ్రైవర్లు, యువత నిర్వీర్యం అవుతుందని అన్నారు .అదేవిధంగా మానసిక ,శారీరక అనారోగ్యాలకు డ్రగ్స్ కారణభూతమవుతుందని సి.ఐ జి.ఏ.వి రమణ అన్నారు.వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా, వాహనాలను రహదారి నిబంధనలకు అనుగు ణంగా నడపాలని, ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాల నియంత్రణకు ,రోడ్డు ప్రమాదాల నివారణ పై అందరికీ అవగాహన కలిగించుట కోసం ఆటో యూనియన్ లో ఉన్న అన్ని ఆటోలకు డ్రగ్స్ వద్దు బ్రో.. , హెల్మెట్ ధరించండి – ప్రాణాలను కాపాడుకోండి, అనే నినాదాలు గల స్టిక్కర్లను అంటించడం జరిగిందని ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు చెప్పారు.ఈ కార్యక్రమంలో గజపతినగరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారం ధరలు మరోసారి ఢమాల్.. రేట్లలో మళ్లీ మార్పులు.. ఇవాళ ఎంతంటే..?

తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు మళ్లీ తగ్గాయి. అంతర్జాతీయంగా సానుకూల ధోరణి నెలకొనడం, దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గడంతో ధరలు పడిపోతున్నాయి. గత కొద్ది రోజులుగా బంగారం ధరలు పతనమవుతుండగా.. మంగళవారం మరోసారి తగ్గాయి. ఇవాళ వివిధ ప్రాంతాల్లో ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.పసిడి ధరలు మళ్లీ స్వల్పంగా తగ్గాయి. ఈ వారం మొదలు నుంచి గోల్డ్, సిల్వర్ రేట్లు తగ్గుముఖం పడిపోతున్నాయి. సోమవారం బంగారం ధర ఏకంగా రూ.1300 మేర తగ్గగా.. మంగళవారం కూడా స్వల్పంగా పడిపోయాయి. గోల్డ్ ధరలు పతనమవుతుండటంతో కొనుగోలుదారులు కూడా ఊరట చెందుతున్నారు. త్వరలో పెళ్లిళ్ల సీజన్ మొదలుకానుంది. ఈ క్రమంలో బంగారం, వెండి రేట్లు తగ్గుతుండటం కాస్త ఉపశమనం లభిస్తోంది. డాలర్ మళ్లీ బలపడుతుండటంతో బంగారం ధరలు పడిపోతున్నట్లు బిజినెస్ అనలిస్టులు చెబుతున్నారు. అయితే ఈ పతనం ఎంతకాలం ఉంటుందనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోయింది. మంగళవారం దేశంలోని వివిధ ప్రాంతాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022